# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 210 గురువారం 9 - 04 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349




# అమరావతిలో రూ. 2534 కోట్లతో కేంద్రం భారీ నిర్మాణాలు

**న్యూఢిల్లీ/అమరావతి, ఏప్రిల్ 8:** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ. 2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్నిర్మాణం కోసం రూ. 1,299.08 కోట్లు, నివాస సముదాయాల ఏర్పాటు కోసం రూ. 1,234.91 కోట్లతో కూడిన పీఐబీ మెమోరాండం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే కేబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఫైల్‌కు క్లియరెన్స్ రావాల్సి ఉంది.
అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఫైల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు.
అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు. సీపీడబ్ల్యూడీ కోసం 22.53 ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఆఫర్ చేసింది. ఇందులో 5.53 ఎకరాలు సెక్రటేరియట్ నిర్మాణానికి, 17 ఎకరాలు నివాస సముదాయాల ఏర్పాటుకు కేటాయించారు. కేబినెట్ సెక్రటేరియట్ నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.



### 50 శాతం సుంకాలు విధిస్తాం..

## ట్రంప్ తాజా హెచ్చరిక

**వాషింగ్టన్: ఏప్రిల్ 08 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాలపై 50 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తమ దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేసే దేశాలపై ఈ టారిఫ్‌లు విధిస్తామన్నారు. ఈ విషయంలో ఏ దేశాన్ని మినహాయించేది లేదని ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు పేర్కొన్నారు. ఇరాన్‌తో కుదిరిన ఒప్పందంలో భాగంగా యురేనియం ఎన్రిచ్‌మెంట్ ప్రోగ్రాంను నిలిపివేసేందుకు ఆ దేశం అంగీకరించిందని ట్రంప్ దీనికి ముందు ప్రకటించారు. తాజా పరిణామాలను పాలనాపరమైన మార్పుగా పేర్కొన్నారు. ఇరాన్‌పై సుంకాలు, ఆంక్షల నుంచి ఉపశమనం కల్పించేందుకు ఆదేశంతో చర్చలు జరుపుతున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో ఆ దేశంలో కలిసి చేస్తామన్నారు. అణుకేంద్రాలపై దాడుల వల్ల ఏర్పడిన వ్యర్థ పదార్థాలను ట్రెహ్రాన్ సహాయంతో వెలికితీసి తొలగిస్తామని చెప్పారు. కాల్పుల విరమణ ప్రతిపాదనలోని 15 అంశాల్లో చాలామటుకు ఏకాభిప్రాయం కుదిరిందని తెలిపారు. మిలటరీ లక్ష్యాలను తాము దాదాపు సాధించినట్టు ప్రకటించారు.

## 87వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్..




**గుంటూరు:ఏప్రిల్ 08 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బార్'ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించారు. సాధారణ ప్రజలే కాకుండా టీడీపీ కార్యకర్తలు, నేతలు సైతం తమ సమస్యలను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంతో ఓపికగా వారి సమస్యలు విని వినతులు స్వీకరించారు మంత్రి లోకేశ్.
ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటుపైనా మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు అందింది. సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటు సందర్భంగా విజయవాడలోని లోకో పైలట్ల గాలా డిపోను తరలించకుండా చూడాలని మంత్రికి సిబ్బంది విజ్ఞప్తి చేశారు. కోవిడ్ వల్ల నష్టపోయిన హైర్ బస్ యజమానుల బస్సులకు రీప్లేస్మెంట్ కల్పించి ఆదుకోవాలని యజమానులు కోరారు. వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.63 ఎకరాల భూమిని ఆక్రమించారని మంత్రి లోకేశ్‌కు కర్నూలు జిల్లా గుండంపాడుకు చెందిన ఎస్. చిన్న శివమ్మ ఫిర్యాదు చేశారు. ఘటనపై విచారించి తమ భూమిని తిరిగిచ్చేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న మంత్రి లోకేశ్ వారి నుంచి వినతులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా లోకేశ్ ట్వీట్ చేశారు.



### తెలుగు రాష్ట్రాలకు

## భారీ వర్ష సూచన..

**హైదరాబాద్/అమరావతి, ఏప్రిల్ 08:** తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్ వచ్చింది. రెండు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ, రాయలసీమతోపాటు తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉత్తర, దక్షిణ ద్రోణి ఏర్పడిందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు చేసింది.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం..

బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు వేగంతో వీస్తాయని చెప్పింది. ఇక గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వివరించింది.


దక్షిణ కోస్తా ఏపీలో..

బుధ, గురు వారాల్లో తేలికపాటి

2లో

### అభ్యంతరకర వ్యాఖ్యలను హర్షించే రోజులకు

## కాలం చెల్లింది: జనసేన




2లో

## రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలి

**అమరావతి, ఏప్రిల్ 08 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రహదారులు, భవనాలు, రవాణాశాఖపై సచివాలయంలో ఈరోజు(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఈ సమీక్షకు మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,

2లో





2లో

### గుంటూరులో

## అంబటి రాంబాబు వీరంగం..

## పోలీసులతో దురుసు ప్రవర్తన

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..

నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయంది. శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది.

రాయలసీమలో..

బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. గురు, శుక్ర వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది.

తెలంగాణలో రాగల మూడు రోజుల వాతావరణ పరిస్థితులు..

ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల చక్రవాత ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో బుధవారం ఏర్పడిందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ రోజు (బుధవారం) తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు ఒకటి రెండు జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజులు రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ రోజు రాష్ట్రంలోని ఒకటి.. రెండు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది.

## అభ్యంతరకర వ్యాఖ్యలను హర్షించే రోజులకు కాలం చెల్లింది: జనసేన

అమరావతి, ఏప్రిల్ 8: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట వైసీపీ ఆందోళనలు చేయడంపై జనసేన అగ్రనేతలు స్పందించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు దాడికి యత్నించిన ఘటనను ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారని అన్నారు. ఈ అంశంపై పార్టీ ముఖ్యులతో బుధవారం ఉదయం చర్చించారని తెలిపారు. ఏబీఎన్ ఛానెల్‌లో ప్రసారమైన వీకెండ్ కామెంట్‌లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని చెప్పారు. 'జెన్ – – జీ'ని తక్కువ అంచనా వేయొద్దని పవన్ కల్యాణ్ పలు సందర్భాల్లో జెన్ -- జీ గురించి ప్రస్తావిస్తారని అన్నారు. జెన్ జీ తరం వారి ఆలోచనలను, వారి నిశిత పరిశీలనను ప్రజా జీవితంలో ఉన్నవారు తక్కువ అంచనా వేయకూడదని పవన్ కల్యాణ్ స్పష్టంగా చెప్పారని అన్నారు.ప్రజా ప్రతినిధులు, నాయకులు, సెలబ్రిటీస్ నడవడికను, వారి నోటి నుంచి వచ్చే ప్రతి మాటను జెన్ -- జీ పరిశీలిస్తుందని అన్నారు. 90వ దశకం రాజకీయాలు, హద్దులు దాటే మాటలు, అభ్యంతరకర వ్యాఖ్యలను హర్షించే రోజులకు కాలం చెల్లిందనే వాస్తవాన్ని ప్రజా క్షేత్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ, విశ్లేషకులు పరిగణనలోకి తీసుకోవాలని పవన్ కల్యాణ్ బలంగా చెబుతున్నారని ప్రస్తావించారు. జనసేన నాయకులకు, వీర మహిళలకు, శ్రేణులకు కూడా ఈ విషయాన్ని ప్రస్ఫుటంగా తెలియజేయాలని పార్టీ ముఖ్యులను పవన్ కల్యాణ్ ఆదేశించారని జనసేన అగ్రనేతలు పేర్కొన్నారు.

## రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్ల పైచిలుకు రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలని సూచించారు. మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని పేర్కొన్నారు. అతి తక్కువ వ్యయానికే ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## క్రోసూరు సిపిఐ గడపగడప కార్యక్రమం



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలంలో కన్నా కాలనీలో సిపిఐ గడప గడప కార్యక్రమంలో ఏ ఇంట చూసిన ఏ వార్డులో చూసిన కూటమి ప్రభుత్వం నిరుపేదలకు నివే స్థలాలు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్న ప్రాంతంలో రెండు సెంట్లు రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసి రాజధాని భజన తప్ప ప్రజలు పరిపాలన విధానంలో వంద రోజులు 100 గ్రామాలన్ని పెట్టి 56 గ్రామాలు గ్రామసభలు జరిగిన పెద్దకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు ఒక్క గ్రామ సభలో ఒక్క రేషన్ కార్డు పంపిణీ జరగలేదని ప్రజలు గొగోళ్లు పెడుతున్నారు నివే స్థలాలు దరఖాస్తుల పెట్టి రేషన్ కార్డుకు దరఖాస్తులు పెట్టి సంవత్సరం దాటినా కూడా ప్రభుత్వం వచ్చి 21 నెల అయినా పెద్దకూరపాడు నియోజవర్గంలో క్రోసూరు మండలం క్రోసూరు గ్రామంలో ఒక రేషన్ కార్డు గాని రెండు సెంట్లు స్థలము గాని నిరుపేదలకు ఇంతమటుకు పెట్టిన దరఖాస్తులకి సర్వే జరగలేదు అని సిపిఐ నాయకులతో ప్రజలు బాధలు తెలియజేసినారు ఈ నెల 10వ తారీఖున సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు స్థలాలు రేషన్ కార్డులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే పింఛను ఇవ్వాలని క్రోసూర్ తాసిల్దార్ ఆఫీస్ వద్ద పదో తారీకు ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమం చేయబోతున్నామని కార్యదర్శి పోదుగంటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు

## గుంటూరులో అంబటి రాంబాబు వీరంగం.. పోలీసులతో దురుసు ప్రవర్తన

గుంటూరు, ఏప్రిల్ 8: మాజీ మంత్రి అంబటి రాంబాబు సోదరులు గుంటూరులో మరోసారి హంగామా సృష్టించారు. జిల్లాలోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలకు వైసీపీ పిలుపునిచ్చింది. వైసీపీ నిరసనకు పోలీసులు అనుమతి ఇచ్చారు. శాంతియుతంగా నిరసనలు చేపట్టాలని సూచించారు. ఇందుకు విరుద్ధంగా ఆంధ్రజ్యోతి కార్యాలయంవైపుకు దూసుకెళ్లేందుకు అంబటి రాంబాబు, అతడి సోదరుడు అంబటి మురళి యత్నించారు. వైసీపీ కార్యకర్తలతో కలిసి బారికేడ్లను తోసుకుంటూ వెళ్లారు. అడ్డుకోబోయిన పోలీసులతో అంబటి రాంబాబు వాగ్వాదానికి దిగారు. వారితో దురుసుగా ప్రవర్తించారు. తాము అధికారంలోకి వచ్చాక మీ అంతు చూస్తామంటూ పోలీసులకు వార్నింగ్ ఇస్తూ అంబటి సోదరులు వీరంగం సృష్టించారు. ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద అంబటి రాంబాబు, వైసీపీ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు.

గతంలో కూడా అంబటి రాంబాబు పలు చోట్ల బారికేడ్లను తోసివేయడం, అడ్డుకున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించి వారిని హెచ్చరించిన విషయం తెలిసిందే. మాజీ సీఎం జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంలో సత్తెనపల్లి వద్ద పోలీసులు ఏర్పాటు చేసి బారికేడ్లను తోసివేసి అంబటి రాంబాబు హల్‌చల్ చేశారు. ఈరోజు కూడా గుంటూరు ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద పోలీసులతో అంబటి రాంబాబు ప్రవర్తించిన తీరు తీవ్ర రచ్చకు దారితీసింది.



**పల్నాడు జిల్లా:-** సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు పాతూరి కోటేశ్వరరావు, గారి అమ్మ గారు అయిన శ్రీమతి పాతూరి మల్లేశ్వరి, గారు మృతి చెందారు అని విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం గారు.

## తప్పిపోయిన బాలుడిని తక్కువ సమయంలోనే పట్టుకొని కుటుంబానికి అప్పగించిన...కల్వకుర్తి రెండవ ఎస్సై రాజశేఖర్...



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో నివాసముంటున్న మాకం సత్యనారాయణ సన్నాఫ్ మైబు వయసు 48 సంవత్సరాలు కులం ముదిరాజ్ జూనియర్ అసిస్టెంట్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన వాస్తవ్యులు. ఒక కుమారుడు ఒక కూతురు సంతానం కలదు. నా కొడుకు మహేందర్ వయసు 15 సంవత్సరాలు 9వ తరగతి ఊరుకొండలో వెంకట బలరామయ్య హైస్కూల్లో చదువుతున్నాడు ఆరో తారీకు నాలుగోవ నెల 2026 రోజున రాత్రి 10 గంటలకు మేము అందరం భోజనం చేసిన తర్వాత మరి అట్టి రోజు అనగా ఏడవ తారీఖు నాలుగో నెల 2026 రోజున తెల్లవారుజామున 5 గంటల సమయంలో మేము నిదుర లేచి చూసే వరకు నా కొడుకు కనిపించడం లేదు అని ఇంట్లో మరియు చుట్టుపక్కల మొత్తం వెతికాము ఎక్కడ ఆచూకీ తెలియకపోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై తక్కువ సమయంలోనే విధి నిర్వహణలో భాగంగా ఐడెంటిటీ చేసి బాలుని తీసుకొని వచ్చి కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చిన తల్లిదండ్రులను పిలిపించి వారికి తప్పిపోయిన తొమ్మిదేళ్ల మహేందర్ ను తల్లిదండ్రులకు కల్వకుర్తి రెండవ ఎస్సై రాజశేఖర్ మహేందర్ ను తల్లిదండ్రులకు అప్పచెప్పారు ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ... ఎస్సై కి వారి సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.




మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఢఅర్బన్ డవలెప్మెంట్ మంత్రివర్యులు శ్రీ పొంగురి నారాయణ గారిని సచివాలయం నందు.సత్తెనపల్లి శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మర్యాదపూర్వకంగా కలిసి. సత్తెనపల్లి పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి గురించి మరియు పలు కీలక అంశాలపై చర్చించారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో.....సంవత్సరాల కళకు సహకారం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా:-** రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో గతకాలంగా విద్యుత్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే నారాయణ రెడ్డి దృష్టికి తీసుకోవడంతో విద్యుత్ ఏ ఈ మరియు ఏ డి తో మాట్లాడి 100కేవీ ట్రాన్స్ఫార్మర్ గ్రామానికి మంజూరి చేసి గ్రామానికి 24 గంటల విద్యుత్ సమస్యకు పరిష్కరం జరిగిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చి విద్యుత్ బల్బులు వెలిగించారు. గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, అధ్యక్షులు మలే రామచంద్రారెడ్డి, మాజీ మండల అధ్యక్షలు గుజ్జుల మహేష్, లైన్మాన్ వెంకటయ్య, వశ్య, నాయకులు వెంకరాజు రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు శారదా అంజమ్మ, రాజు, మల్లేష్,శేఖర్,చెన్నకేశవులు రాములు, మల్లయ్య, సాయినాద్, పెంటయ్య,జంగయ్య, శ్రీశైలం, చెన్నయ్య బోళ్ల శివ , కృష్ణా తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదుదారుడి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి.- పల్నాడు కలెక్టర్ కృతిక శుక్లా.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులకు సమాధానం చెప్పడం కంటే అర్జీ దారుడి సమస్యలకు పరిష్కారం చూపడానికి ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే రీ ఓపెన్ కేసులను తగ్గించగలమని కలెక్టర్ అన్నారు.బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫిర్యాదులను ఒక శాఖ నుంచి మరొక శాఖకు బదలాయించే అవకాశాన్ని ఆన్ లైన్ ద్వారా ఇవ్వడం జరిగిందని,సంబంధిత అర్జీలతో తమ శాఖకు సంబంధం లేదు అన్నట్టు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.

## అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం



**ఏప్రిల్ 08 క్రైమ్ కౌంటర్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2,534 కోట్లను మంజూరు చేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కోసం రూ. 1,299.08 కోట్లతో, కేంద్ర ఉద్యోగుల నివాస సముదాయాల కోసం రూ. 1,234.91 కోట్లతో ప్రాజెక్టు డీపీఆర్‌లు సిద్ధమయ్యాయి. ఈ ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దీనితో అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కొలువుదీరనున్నాయి.

క్రైం కౌంటర్
గుంటూరు

# సత్తెనపల్లి పి ఎం శ్రీ కేంద్రియ విద్యాలయ విద్యార్థి వినూత్నా పరిశోధన



సత్తనపల్లి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థి శ్లోక్ గుప్తా యొక్క వినూత్న పరిశోధన.
గోశాల నీటి సరఫరా వ్యవస్థలో గొప్ప ఆవిష్కరణ.
10,000/- రూపాయల బహుమతి అందుకున్న విద్యార్థి శ్లోక్ గుప్తా .

పి ఎం శ్రీ కేంద్రియ విద్యాలయ సత్తెనపల్లి విద్యార్థి శ్లోక్ గుప్తా గోశాలల కోసం ఎంతో ఉపయోగకరమైన మరియు వినూత్నమైన ఆటోమేటిక్ వాటర్ సప్లై సిస్టమ్‌పై ముఖ్యమైన పరిశోధన చేసి విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చాడు. ఈ పరిశోధన ద్వారా గోశాలలో నీటి సరఫరా, ఎలాంటి మానవ జోక్యం లేకుండా నిరంతరంగా మరియు సక్రమంగా సాగేందుకు సహాయపడే ఒక స్వయంచాలక వ్యవస్థను (ఆటోమేటిక్ సెన్సార్ మిషన్ ) ప్రతిపాదించాడు.

ఈ పరిశోధన ప్రకారం, పైభాగంలో ఉన్న ఒక పెద్ద ట్యాంక్‌లో నీరు నిల్వ అవుతుంది. అక్కడి నుండి అది స్వయంగా రెండో ట్యాంక్‌కు చేరుతుంది. రెండో ట్యాంక్‌లో ప్రత్యేకమైన సెన్సార్ ఆధారిత వ్యవస్థ అమర్చబడుతుంది. ఈ సెన్సార్‌లు కింద ఉన్న నీటి తొట్టి లో నీటి స్థాయిని నిరంతరం పరిశీలిస్తాయి. తొట్టి లు నిండినప్పుడు నీటి ప్రవాహం స్వయంగా ఆగిపోతుంది. అలాగే నీరు తగ్గినప్పుడు మళ్లీ స్వయంగా (ఆటోమేటిక్) నీటి సరఫరా ప్రారంభమవుతుంది. ఈ విధంగా ఎటువంటి ఉద్యోగి నిరంతరం పర్యవేక్షణ అవసరం ఉండదు మరియు అలారం లేదా ఇతర సమాచార వ్యవస్థ అవసరం ఉండదు. ఈ స్వయంచాలక (ఆటోమేటిక్)నీటి సరఫరా వ్యవస్థ యొక్క ప్రధాన ప్రయోజనం ఏమిటంటే గోశాలలో నీరు ఎప్పటికప్పుడు తాజాగా మరియు శుభ్రంగా ఉంటుంది. నీరు నిల్వ ఉండడం వల్ల కలిగే మురికి మరియు బ్యాక్టీరియా సమస్యలు తగ్గుతాయి. పశువులకు ఎప్పటికప్పుడు శుభ్రమైన నీరు అందుతుంది. దీని వల్ల 2 లేదా 3 సిబ్బంది అవసరం తగ్గి, పశుసేవ మరింత సులభంగా మరియు సమర్థవంతంగా మారుతుంది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, "విద్యార్థి శ్లోక్ గుప్తా సమాజానికి ఉపయోగపడే అద్భుతమైన పరిశోధనను సమర్పించాడు. ఇది పశుసేవ మరియు నీటి నిర్వహణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇలాంటి ఆవిష్కరణలను పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది" అని తెలిపారు.

కేంద్రియ విద్యాలయ సంస్థ ఈ అద్భుతమైన పరిశోధనను ప్రోత్సహించేందుకు విద్యార్థి శ్లోక్ గుప్తాకు ?10,000 ప్రోత్సాహక బహుమతి ప్రకటించింది. తద్వారా అతను తన పరిశోధనను మరింత అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో పెద్ద స్థాయిలో అమలు చేయగలడు.

ఈ పరిశోధన గోశాలలకు మాత్రమే కాకుండా డెయిరీ ఫాంలు, గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థలు, పశు ఆశ్రయ కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలు, ఆశ్రమాలు, పెద్ద పొలాలు మరియు గ్రామాల నీటి నిర్వహణలో కూడా ఉపయోగపడుతుంది. దీని ద్వారా నీటి పొదుపు, పరిశుభ్రత మరియు శ్రమ తగ్గింపు సాధ్యమవుతుంది.

ఈ విజయంపై పాఠశాల కుటుంబం గర్వం వ్యక్తం చేస్తూ, పి ఎం శ్రీ కేంద్రియ విద్యాలయ సత్తెనపల్లి విద్య, విజ్ఞానం మరియు సమాజ సేవలో నిరంతరం కొత్త దిశలను సృష్టిస్తోంది అని తెలిపింది. శ్లోక్ గుప్తా యొక్క ఈ పరిశోధన భవిష్యత్తులో పశుసేవ మరియు గ్రామీణ అభివృద్ధికి కొత్త మార్గాన్ని చూపనుంది అని ఆకాంక్షించారు.

# ఘనంగా సిద్దు పుట్టినరోజు వేడుకలు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పమిడిపల్లి సిద్దు బుధవారం ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా వృద్ధులకు మహిళలకు ఫ్రూట్స్ పంపిణీ సిద్దు చేతుల మీదగా అందజేశారు . ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ యువ నాయకులు గూడిపూడి అశోక్, పెదకూరపాడు మండల ఎస్సీ సెల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి సాంబశివరావు, రాయపూడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలపై సమీక్ష నిర్వహించిన ఎంఈఓలు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల పై సమీక్ష బుధవారం నిర్వహించారు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారులు ఏ కుల ప్రసాద్ రావు, తాడిచెట్టి సత్యనారాయణ . ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు హెచ్ పి ఏ వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, ఈ బాధ్యతను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలు నందు యూనిఫాం, నోట్ బుక్స్, బెల్టు, టై మొదలుకు వస్తువులను పాఠశాల ఆవరణంలో ఎట్టి పరిస్థితుల్లో అమ్ముటకు వీలు లేదని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లు దీన్ని అతిక్రమించిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒంటిపూట బడులు సకాలంలో క్లోజ్ చేయడం మరియు ఎవరు కూడా మధ్యాహ్నం పాఠశాలు నడపరాదని తెలిపారు . పాఠశాలలకు ప్రభుత్వ పర్మిషన్ కావాలంటే తప్పనిసరిగా పక్కా బిల్డింగ్ అయ్యి ఉండాలని.రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలు మేరకు ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ , ఎం శివ నాగేశ్వరావు, షేక్ ఖలీల్ , ప్రైవేట్ మరియు ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిస్టర్. అర్పిత , సిస్టర్ వై. విజయరాణి, ఎన్ కోటేశ్వరావు , లలిత్ బాబు , శ్రీమతి కవిత , వై బాల రెడ్డి , మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బందిలి పాల్గొన్నారు.

# నరసరావుపేట లో నూతన ఎస్సీ కాంప్లెక్స్ నిర్మించాలి.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ లకు వినతి పత్రం అందజేసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్.



**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట ప్రతినిధి.(జి.యం.కె)–** నరసరావుపేట పట్టణం పల్నాడు జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతంలో ఎస్సీల నిరుద్యోగ సమస్య అధికం అవడం వలన పట్టణంలో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ లో సుమారు 64 షాపులు మాత్రమే ఉండగా ఎంతోమంది నిరుద్యోగులు ఇంకా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం గుర్తించి,లేకపోతే స్థలం కొనుగోలు చేసి అయినా నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని తద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ వేల రూపాయలు అద్దెలు కట్టలేని పరిస్థితిలో ఉన్న ఎస్సీలకు నూతన షాపింగ్ కాంప్లెక్స్ లు ఉపయోగకరంగా ఉంటాయని బుధవారం నరసరావుపేట స్టేషన్ రోడ్ లోని ఎస్సి కాంప్లెక్స్ ను సందర్శించిన మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి.విజయ్ కుమార్ మరియు మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేతపూడి విజయ్ శేఖర్ లకు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ మెమోరాండం అందచేశారు.

అంతేగాక ఇప్పటికీ ఉన్న 64 షాపులలో కుల ప్రాతిపదికన ఇచ్చిన షాపులను ఏ షాపులైనా ఖాళీ అయితే తిరిగి ఏ కులానికి సంబంధించిన వారి షాపు ఖాళీ అవుతుందో అదే కులానికి సంబంధించిన వ్యక్తులకు షాపులను కేటాయించాలని తద్వారా ఇరు సామాజిక వర్గాల మధ్య వైశ్యమాలు,విభేదాలు తలెత్తకుండా ఉంటాయని అందరూ సోదర భావంతో తమ తమ వ్యాపారాలు చేసుకుంటూ ఉంటారని గోదా జాన్ పాల్ అర్జీలో తెలియజేశారు. ఈ మేరకు స్పందించిన మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి తప్పకుండా నూతన షాపింగ్ కాంప్లెక్స్ కొరకై ప్రభుత్వానికి నివేదిక తెలియజేస్తామని రాష్ట్రంలో కోటమ్మ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు. తదుపరి మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేతపూడి విజయ్ శేఖర్ లకు దుస్సలువాతో ఎస్సి శ్రేణులు ఘనంగా సత్కరించారు.

# చిన్నారులకు దీవెనలు అందించిన సుధీర్ భార్గవ్ రెడ్డి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** మందడి వారి నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల సత్తెనపల్లి పట్టణం నందు సత్తెనపల్లి రూరల్ మండలం కట్టమూరు గ్రామానికి చెందిన మందడి మోహన్ ప్రసాద్ ఝాన్సీ ల కుమార్తె, కుమారుడు యామిని ప్రియా, వాసుదేవ్ ప్రసాద్ ల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, కళ్ళం విజయ్ భాస్కర్ రెడ్డి, చిలకా జైపాల్, అబ్బూరు వీరాంజనేయులు, పృధ్వి రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో వ్యవసాయానికి తీరని నష్టం: అచ్చెన్నాయుడు



**పశ్చిమగోదావరి జిల్లా , ఏప్రిల్ 8** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో వ్యవసాయానికి తీరని నష్టం జరిగిందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో గోదావరి జిల్లాల్లో కాలువలో కనీసం మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. ఈరోజు(బుధవారం) పశ్చిమగోదావరి జిల్లాలో అచ్చెన్నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో అన్నదాతలు చేసేదేమీ లేక క్రాప్ హాలిడే ప్రకటించారని ప్రస్తావించారు. జగన్ దుర్మార్గుడు.. రూ.12 లక్షల కోట్లు అప్పు చేసి పోయారని ధ్వజమెత్తారు. దుర్మార్గుడు జగన్ చేసిన అప్పులకు తమ ప్రభుత్వం వడ్డీ కడుతోందని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో వ్యవసాయ కాలువలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో జగన్ పోలవరాన్ని ముంచేశారని ఆగ్రహించారు. దిక్కుమాలిన పేపర్, దిక్కుమాలిన టీవీతో వచ్చి అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కోకు దమ్ము ధైర్యం ఉంటే రావాలని.. ఐదేళ్లలో వ్యవసాయానికి ఎంత ఖర్చు పెట్టారో మాట్లాడుదామని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

## ఏపీలో నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం: మంత్రి రవికుమార్



**విజయవాడ, ఏప్రిల్ 8 :** ఏపీలో నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. రైతులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సీఎం చంద్రబాబు తమను ఆదేశించారని పేర్కొన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచకూడదని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండొద్దని సీఎం ఉద్దేశమని చెప్పుకొచ్చారు. ఈరోజు(బుధవారం) విజయవాడలోని గుణదల విద్యుత్ సౌధలో నూతన కార్యాలయాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

శరవేగంగా సబ్ స్టేషన్స్ నిర్మాణాలు..

గుణదల విద్యుత్ సౌధలో నూతన కార్యాలయం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అందరి కృషి కారణంగానే విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చిందని అన్నారు. నూతన సబ్ స్టేషన్స్ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని స్పష్టం చేశారు.

సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు..

విపత్తుల సమయాల్లో మన విద్యుత్ శాఖ అధికారుల పని తీరు అభినందనీయమని అన్నారు. గంటల వ్యవధిలోనే విపత్తు తర్వాత విద్యుత్ సరఫరా, స్తంభాలు ఏర్పాటు చేయడంలో సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రజలకు ఇంకా మంచి సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ శాఖ పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## అమరావతి పనులపై సమీక్ష.. మంత్రి నారాయణ ఆదేశాలివే



**అమరావతి, ఏప్రిల్ 8:** అమరావతి అభివృద్ధిని వేగవంతం చేస్తూ వివిధ భవనాలు, ఇళ్లు, మౌళిక సదుపాయాల నిర్మాణాన్ని పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి నారాయణ ఈరోజు(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెలలోనే పలు భవనాల నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించడంపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. పనులు వేగంగా పూర్తి చేయాలని సంస్థల అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. అమరావతిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల కోసం మొత్తం 4,026 ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నిర్మాణాలు పూర్తవుతున్న టవర్ల వద్ద మౌలిక సదుపాయాలు(రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు) కల్పించడంపై సమావేశంలో చర్చించారు. ఈ సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ఏజీఐసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, ఇంజినీర్లు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవాడ ఉగ్రవాద కేసులో షాకింగ్ విషయాలు.. 42 మంది అమ్మాయిలను..

**అమరావతి, ఏప్రిల్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ ఉగ్రవాద లింకుల కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్‌కు చెందిన సైదా బేగం విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. మహిళలను ఉగ్రవాద దిశగా ఆకర్షించేలా సైదా బేగం యత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 42 మంది యువతులను రిక్రూట్ చేసింది. అనే పేరుతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి, జిహాదీ గ్రూప్స్‌లో యువతను ఆకర్షించే విధంగా వీడియోలు షేర్ చేసినట్లు తెలుస్తోంది. లాడెన్, జకీర్ నాయక్ తదితరుల జిహాదీ వీడియోలను సైదా బేగం వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేసింది. ఇన్‌స్టాలో 40 అకౌంట్లలో జిహాదీ వీడియోలు ఉంచి, మదర్సాల్లో మతపరమైన శిక్షణ తర్వాత వెపన్ ట్రైనింగ్‌కు సన్నాహాలు చేసినట్లు విచారణలో తెలుస్తోంది. పోలీసులు వాట్సాప్‌లో భారీగా ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని ట్రైనింగ్, రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినవిగా గుర్తించారు. ప్రస్తుతం ఉగ్రవాద లింకులపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. తద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## నరసరావుపేట ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ షాపులను ఎస్సీ లు మాత్రమే నిర్వహించాలి.-

వ్యాపారాల కొరకు షాపుల లబ్దిదారులకు రుణాలు అందేలా చూస్తాం. –
ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్,మరియు డైరెక్టర్.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె.)–** నరసరావుపేట పట్టణం స్టేషన్ రోడ్ లోని ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ను బుధవారం రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మరియు మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ శేఖర్ కాంప్లెక్స్ లోని అన్ని షాపులను తనిఖీ చేసారు.ఈ తనిఖీలో షాపులు పొందిన లబ్ధిదారులు కాకుండా వేరే సామాజిక వర్గాల వారు వ్యాపారాలు చేసుకోవడం గుర్తించారు.ఈ సందర్భంగా చైర్మన్ మరియు డైరెక్టర్ మాట్లాడుతూ నర్సరావుపేట షాపింగ్ కాంప్లెక్స్ కు రిపేరు నిమిత్తం 27లక్షల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల కోసం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.ఇక్కడ షాపింగ్ కాంప్లెక్స్ లో ఎస్సీలు కాకుండా వేరే వాళ్ళు షాపులు నిర్వహిస్తూ వ్యాపారాలు చేసుకుంటున్నారని తక్షణమే వారు షాపులను ఖాళీ చేయాలని తెలిపారు.ఎస్సీలకుమంజూరు చేసిన షాపుల లో ఎస్సీ వర్గాలే వ్యాపారులు చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారు లకు ప్రభుత్వం ద్వారా లోన్ సదుపాయం అందిస్తామని ప్రతి షాపు లబ్ధిదారుడు సొంతగా వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు,షాపులు పొందిన లబ్దిదారులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన నిలిచేది కాంగ్రెస్ మాత్రమే..

**ఉపాధి హామీ రక్షణకై సిపిఐ పాదయాత్రకు పల్నాడు జిల్లా కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది.-గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్.**



**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)–** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని మరియు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ,సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుంచి అనంతపురం జిల్లాలో చేపట్టనున్న మూడు రోజుల పాదయాత్రకు పల్నాడు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి ఈనెల 10వ తేదీ అనంతపురంలో స్వయంగా పాదయాత్రలో పాల్గొని ఉపాధి హామీ చట్టం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించనున్నారని పేర్కొన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు మరియు కూలీలకు చేస్తున్న అన్యాయాలను ఆయన తీవ్రంగా ఖండించారు.రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని విమర్శించారు.షర్మిల రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని అత్యంత బలోపేతం చేసే వరకు తాము అలుపెరగని పోరాటం చేస్తామని అలెగ్జాండర్ సుధాకర్ స్పష్టం చేశారు.అలాగే రాబోయే ఎన్నికలలో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిని చేసే వరకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటామని ఆయన తన కృతనిశ్చయాన్ని చాటారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు,నాయకులు మరియు కార్యకర్తలు ఈ పాదయాత్రకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు..

# ఈ ఏడాది వర్షాలు తక్కువే

### ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనా ఐఎండీ బులెటిన్ ఈ నెలాఖరులో విడుదల



**విశాఖపట్నం, ఏప్రిల్ 8** దేశ వ్యవసాయ రంగానికి కీలకమైన నైరుతి రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం చూపనుంది. నాలుగు నెలల రుతుపవనాల సీజన్‌లో అత్యంత కీలకమైన రెండో భాగం అంటే ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, కొన్నిచోట్ల ఎక్కువ రోజులు పొడి వాతావరణం కొనసాగుతుందని, మరికొన్నిచోట్ల ఎక్కువ వర్షాలు కురుస్తాయని ప్రైవేటు వాతావరణ సంస్థ 'స్కైమెట్' పేర్కొంది. ఈ మేరకు మంగళవారం బులెటిన్ విడుదల చేసింది. సాధారణంగా భారత వాతావరణ సంస్థ(ఐఎండీ) ఏప్రిల్ రెండు, మూడు వారాల మధ్య నైరుతి రుతుపవనాలపై ముందస్తు అంచనా నివేదిక విడుదల చేస్తుంది. దాని కంటే ముందే స్కైమెట్ బులెటిన్ విడుదల చేసింది. జూన్ నుంచి సెప్టెంబరు వరకు దీర్ఘకాలిక సగటులో 94 శాతం వర్షపాతం కురుస్తుందని పేర్కొంది. ఈ సీజన్‌లో దేశంలో 868.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. అయితే, 817 మిల్లీమీటర్లు, లేదా దానికి 5 శాతం ఎక్కువగానీ, 5 శాతం తక్కువగానీ నమోదవ్వొచ్చని స్కైమెట్ అంచనా వేసింది. జూన్, జూలై ల్లో సంతృప్తికరంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. సాధారణంగా జూన్‌లో 165.3 మిల్లీమీటర్ల వర్షం కురవాలి. అయితే, ఆ నెలలో దీర్ఘకాలిక సగటులో 101 శాతం వర్షపాతం నమోదు కానుందని స్కైమెట్ తెలిపింది. జూలైలో 280.5 మిల్లీమీటర్ల వర్షం కురవాలి. కానీ దీర్ఘకాలిక సగటులో 95 శాతం కురుస్తుందని అంచనా వేసింది. ఆగస్టులో 254.9 మిమీ వర్షం కురవాల్సి ఉండగా 92 శాతం.. సెప్టెంబరులో 167.9 మిల్లీమీటర్లకుగాను అందులో 89 శాతం వర్షం కురుస్తుందని అంచనావేసింది. ఇదిలావుండగా పసిఫిక్ మహాసముద్రంలో ప్రస్తుతం తటస్థ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇవి క్రమేపీ ఎల్‌నినో దిశగా మార్పు చెందనున్నాయి. జూన్, జూలై నాటికి ఎల్‌నినోగా మారుతుంది. తర్వాత ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో బలపడుతుంది. దీనివల్ల పసిఫిక్ నుంచి వచ్చే రుతుపవన గాలులు బలహీనంగా మారనున్నాయి. హిందూ మహాసముద్రంలో ఇండియన్ ఓషన్ డైపోల్(ఐవోడీ) ప్రస్తుతం నెగెటివ్‌గా ఉన్నప్పటికీ ఆగస్టు, సెప్టెంబరు నాటికి పాజిటివ్‌గా మారే అవకాశం ఉంది. ఐవోడీ మరింత బలంగా మారితే ఎల్‌నినోపై ఆధిపత్యం కొనసాగి వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉందని, అలాగని ఎల్‌నినో ప్రభావాన్ని తక్కువగా చూపలేమని స్కైమెట్ పేర్కొంది.

# 'ఏబీఎన్' కార్యాలయంపై వైసీపీ దాడి హేయం!

**గుంటూరు, ఏప్రిల్ 8** ఏబీఎన్ ప్రధాన కార్యాలయంపై వైసీపీ మూకల దాడిని రాజధాని ప్రాంత రైతులు, మహిళలు ముక్తకంఠంతో ఖండించారు. ప్రజలు అధికారాన్ని ఊడబీకి ఇంట్లో కూర్చోబెట్టిన తర్వాత కూడా దౌర్జన్యాలకు దిగడం ఆ పార్టీ నేర స్వభావాన్ని తెలియజేస్తోందని మండిపడ్డారు. అమరావతిపై విషం చిమ్ముతూ జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోవాలా? కడుపు మండి విమర్శిస్తే, సమాధానం చెప్పుకోలేక దాడులకు పాల్పడతారా? అంటూ నిలదీశారు. అమరావతిపైన కక్షతోనే మావిగన్ అంటూ నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆంధ్రజ్యోతి' మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ ఆది నుంచి తమకు, ఉద్యమానికి బాసటగా నిలిచారని, ఆయన మద్ధతును ఎప్పటికీ మరువలేమని చెప్పారు. మావిగన్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలని, రైతుల గుండెల్లో రేగుతున్న మంటలకు ఆయన అక్షర రూపమిచ్చారని చెప్పారు. వారి ఆవేదనను వ్యక్తపరిచిన వేమూరి రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఆటవిక ప్రవృత్తి ఏమాత్రం సమర్ధనీయం కాదని రాజధాని రైతులు స్పష్టం చేశారు.

దౌర్జన్యాలతోనే వైసీపీ పతనం

దౌర్జన్యాలతో, దాడులతో నెగ్గుకురావాలని వైసీపీ అనుకుంటోంది. కానీ అవే దౌర్జన్యాలు వారిని పతనం వైపు నెడతాయి. అధికారంలో ఉన్నప్పుడు మాపై దౌర్జన్యాలు చేశారు. మహిళలని కూడా చూడకుండా, మగ పోలీసులతో, బూటుకాళ్లతో తన్నించారు. అదే జగన్‌ను ఇంటికి పంపింది. ఇంకా మారకపోతే ఆయన ఇంకా ఎక్కడికి వెళతారో చెప్పలేం.

ఇలాంటి పార్టీని ఎప్పుడూ చూడలేదు

నా జీవితంలో ఇలాంటి దుర్మార్గపు పార్టీని ఎప్పుడూ చూడలేదు. రాజకీయ పార్టీలు ఇలా కూడా ఉం టా యా అనిపిస్తోంది. ఎవరైనా ప్రశ్నిస్తే దాడి చేయడమేనా? అధికారంలో ఉన్నా.. ఊడినా అదే పనా? ఇది ప్రజాస్వామ్యమా? ఆటవిక రాజ్యమా? ఇలాంటి ఆటవిక ప్రవృత్తిని ఏ ఒక్కరూ అంగీకరించకూడదు.

వినాశకాలే.. విపరీత బుద్ధి

వినాశకాలే.. విపరీత బుద్ధి అంటారు. సాక్షాత్తూ.. ఆ కలియుగ ప్రత్యక్ష దైవ సన్నిధి దగ్గర ఉండి మాట్లాడుతున్నా. ఈ పోకడలే జగన్‌ను పదవికి దూరం చేశాయి. ముందు ముందు రాజకీయాలకు కూడా దూరం చేస్తాయి. ఇది శాపం కాదు.. ఆయన చేసిన కర్మలకు ఫలం!

# క్రైం కౌంటర్ ప్రకాశం

గురువారం 09 ఏప్రిల్ 2026





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా..,..**మార్కాపురం కలెక్టరేట్ వద్ద సుంకేసుల పునరావాస కాలనీ, అదేవిధంగా తోకపల్లి వద్ద పునరావాస కాలనీలను పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ విజయ సునీత ...




**క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా....**పట్టణ. ఎస్ఐ. సైదా బాబు మార్కాపురం లోని చక్రపాణి బజార్ లో ఇండో ఫ్యాక్టరీ వెనుక ఓ ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకోని మల్లికార్జున రెడ్డి ( డిష్ మల్లీ) అనే యువకుడు మృతి...



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**మార్కాపురం మండలం రాయవరం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రాములు (60) అనారోగ్యం తో మృతి చెందారన్న వార్త తెలుసుకుని వెళ్లి ఆయన పార్ధివదేహానికి పూనమాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ సిపి నియోజకవర్గ ఇంచార్జి శ్రీ అన్నా రాంబాబు ...

## మున్సిపల్ కార్పొరేషన్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీ.. సిబ్బందిపై ఆగ్రహం

**కృష్ణా జిల్లా, ఏప్రిల్ 8:** మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో మంత్రి కొల్లు రవీంద్ర ఈరోజు(బుధవారం) ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు విభాగాలను తనిఖీ చేసిన మంత్రి.. సిబ్బంది అటెండెన్స్‌ను పరిశీలించారు. సమయపాలన పాటించని సిబ్బందిపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది ఆఫీస్‌కు వచ్చినా అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేయని పరిస్థితి. దీంతో సంతకాలు చేయని వాళ్ల పేర్లు చదివి.. వారి చేత స్వయంగా సంతకాలు చేయించారు కొల్లు రవీంద్ర. మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది బాధ్యరాహిత్యంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకపోతే ఎలా అని సిబ్బందిని ప్రశ్నించారు. సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు జారీ చేశారు.




## జెట్టీ నిర్మాణంతో మత్స్యకారుల లో వెలుగులు - ఎమ్మెల్యే ఇంటూరి



**గుడ్లూరు క్రైం కౌంటర్ ప్రతినిధి,**రామాయపట్నం పోర్టు భూనిర్వాసితులకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా, గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ మూర్తింపేట గ్రామం వద్ద 4.69 ఎకరాల్లో రూ28 కోట్ల అంచనాతో ఏర్పాటుకానున్న జెట్టి నిర్మాణానికి ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలను చేసిన అనంతరం, మొదటి ఇటుకను పేర్చి, జెట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణంతో మత్స్యకారుల పడవల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారుఈ నిధులతో 328 అడుగుల పొడవు, 16 వెడల్పున జెట్టి నిర్మాణంతో పాటు... నిర్వహణ కోసం కార్యాలయాలు, మత్స్యకారుల సౌకర్యాలకు భవనాలు, చేపల ప్లాట్ ఫారం, ఇంకా అనేక మౌలిక వసతులు ఏర్పాటవుతాయనీ చెప్పారు.వచ్చేఏడాది ఏప్రిల్ చివరికల్లా జెట్టి అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. మాట నఈ కార్యక్రమంలో పోర్ట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, మండల తహసిల్దార్ బాలకిషోర్, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, సాలిపేట గ్రామ టిడిపి అధ్యక్షులు వేముల స్వామి, పార్టీ నాయకులు ఆవుల శీను, కర్లపాలెం మాజీ సర్పంచ్ చేపల రమణయ్య, అట్ల కోటయ్య, గొల్లప్రోలు హరిప్రసాద్, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, గద్దగుంట శ్రీను, అవనిగడ్డ కృష్ణ, యనమల రామారావు, కొండబాబు, సుధాకర్, పలువురు కాపునేతలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....**సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా మార్కాపురం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొనకనమిట్ల మండల సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాము.గడచిన ఐదేళ్లుగా వ్యయ ప్రయాసలు పడి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సేవకు సర్పంచ్‌లు మరియు వారి కుటుంబ సభ్యులు చేసిన కృషి, త్యాగాలు ప్రశంసనీయం. రాష్ట్రంలో పాలన మారినా, ఎన్నో ఒత్తిళ్లు వచ్చినా పార్టీని వీడకుండా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై, నాపై నమ్మకంతో పార్టీకి అండగా నిలిచినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశాను. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించేందుకు ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని నేను పిలుపునిచ్చాను....

## సాగునీటిని వనరులను సంరక్షించుకుందాం !ఎమ్మెల్యే ఇంటూరి

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్,** రూ.2.5 కోట్లతో రాళ్లపాడు రిజర్వాయర్ రూ10 కోట్లతో చెరువులు అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార – జలహారతి – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 45 సాగునీటి సంఘాల చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతు నాయకులు, అధికారులతో ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో వారందరితో సమావేశం నిర్వహించారు. చెరువులు, ఇతర నీటి వనరులకు సంబంధించికూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు, విడుదలైన నిధులు, పనుల వివరాలు, పెండింగ్ పనుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. వాన నీరు, ఇతర వనరుల ద్వారా వచ్చే నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించడమే ధ్యేయంగా అధికారులు, సాగునీటి సంఘాల చైర్మన్లు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటికి సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొండికందుకూరు చెరువును రైతులతో కలిసి ఆయన సందర్శించారు. అక్కడ పూజలను చేసి, జలహారతి ఇచ్చారు. కొండికందుకూరు చెరువు అభివృద్ధి, ఆయకట్టు, కాలువలు, తూముల గురించి రైతులతో మాట్లాడారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు.
నియోజకవర్గ ప్రజల జీవనాడి అయిన రాళ్లపాడు రిజర్వాయర్ అభివృద్ధికి ఇప్పటికే రూ2.5 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు పలు చెరువుల రిపేర్లు, అభివృద్ధి పనుల కోసం పది కోట్లు మంజూరయ్యాయని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రైతుల విషయంలో అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమశీ లోఇరిగేషన్ డిఈ హాజరతయ్య, రాళ్లపాడు ప్రాజెక్ట్ డిఇ లు వెంకటేశ్వర్లు, శేషయ్య, రాళ్లపాడు రిజర్వాయర్ ఆయకట్టు చైర్మన్ ఏలూరు



వెంకటేశ్వర్లు, వి ఆర్ కోట సప్లై ఛానల్ చైర్మన్ తల్లపనేని రవీంద్ర, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండలం మాజీ టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు ఈదర నర్సయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, నిమ్మకాయల రామకృష్ణ బోడపాటి అనిల్, నాదెళ్ల వెంకటరమణయ్య, ఏకాంబరం వెంకటరావు, గంగవరపు బ్రహ్మయ్య, షేక్ రఫీ, షేక్ రూబీ వడ్డెళ్ళ రవిచంద్ర , నియోజకవర్గంలోని చెరువు ఆయకట్టు చైర్మన్లు, రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## వైసీపీ హయాంలో విధ్వంసమే అజెండాగా పాలన సాగించారు: ధూళిపాళ్ల




**గుంటూరు జిల్లా, ఏప్రిల్ 8** వైసీపీ హయాంలోని ఐదేళ్లు విధ్వంసమే అజెండాగా పాలన సాగించారని తెలుగుదేశం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు. ప్రజలు వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పినా తీరు మాత్రం మారలేదని ఆగ్రహించారు. రైతులు లేకున్న వారి పేరుతో ఆందోళనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ వార్తలు ప్రచారం చేసి లబ్ధి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈరోజు(బుధవారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ధూళిపాళ్ల మీడియాతో మాట్లాడారు.

నేరస్థులకు వైసీపీ మద్దతు పలుకుతోంది..

ఎక్కడ ఏ గొడవ జరిగినా తమ ప్రభుత్వానికి అంటగడుతున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ధ్వజమెత్తారు. పొన్నూరు నియోజకవర్గంలో వంశీ, గోపీ అనే నేరస్థులకు వైసీపీ మద్దతు పలుకుతోందని ఫైర్ అయ్యారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయని ప్రస్తావించారు. మద్యం దుకాణం వద్ద నలుగురు వైసీపీ కార్యకర్తలతో దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి మధ్య గొడవ జరిగిందని తెలిపారు. దుర్గా ప్రసాద్‌తో వ్యక్తిగత గొడవని రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. కులాల ప్రస్తావన లేకుండానే ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు.

మాకు దాడి చేయాలంటే ఒక్క రోజు పట్టదు..

వైసీపీ అస్తిత్వం కోల్పోతున్న తరుణంలో ఏదో ఒక గందరగోళం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మండిపడ్డారు. తాము దాడి చేయాలని అనుకుంటే ఒక్క రోజు పట్టదని హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడు సహజ వనరుల దోపిడీ, ప్రజలను దోపిడీ చేశారని ఆరోపించారు. ఇప్పుడు అధికారం పోగానే ప్రజల మధ్య గొడవలు పెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహించారు. మహిళలను వేధించే వారిని వెనకేసుకు వస్తున్నారని ఫైర్ అయ్యారు. రప్ప రప్ప అనే వారికి జగన్ మద్దతు పలుకుతున్నారని మండిపడ్డారు.

దాడులు చేసే సంస్కృతికి తావు లేదు..

ప్రజాస్వామ్యంలో దాడులు చేసే సంస్కృతికి తావు లేదని.. కానీ వైసీపీ మాత్రం అవకాశం వచ్చినప్పుడల్లా దాడులు, హింసను ప్రోత్సహిస్తోందని ఫైర్ అయ్యారు. వైసీపీ నేతలు పరిధి దాటి ప్రవర్తిస్తే చట్టాలు తమ పని తాము చేసుకుంటూ వెళ్తాయని అన్నారు. సాక్షి దినపత్రికలో తమపై ఎన్నో వార్తలు రాశారని.. దాడులతో సమాధానం చెప్పాలంటే సాక్షిపై ఎన్ని దాడులు జరగాలని చెప్పుకొచ్చారు. అసత్యాలు రాశారు, తమ కుటుంబ సభ్యులపైనా రాశారని.. చివరకు న్యాయమూర్తులపైన కూడా తప్పుడు రాతలు రాశారని ధ్వజమెత్తారు. వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకున్నారు గాని.. దాడులు చేయలేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు.

# మతం మారితే కులం మారుతుందా!-ఆర్ వెంకట్రావు



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని మతం మారితే కులం మారుతుందా అంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు, పాస్టర్లు, సామాజిక వాదులు తో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ దళితుల క్రైస్తవులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని, భారత రాజ్యాంగం ప్రకారం ఎవరికి నచ్చిన మతంలో వారు ఉండొచ్చని ఆయన అన్నారు. దళిత క్రైస్తవులను ఎస్సీల నుంచి బీసీ–సీ లోకి మార్చటం సరైనది కాదని సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ) తరపున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు గంజి గోపిరాజు మాట్లాడుతూ దళితులు ఏ మతంలో అయినా మారే రాజ్యాంగ హక్కు కల్పించిందని అన్నారు. దళితులపై బూర్జువా పార్టీలు అణచివేత ధోరణి ఇప్పటికీ కొనసాగుతూ ఉందని అందుకు నిదర్శనమే ఈ యొక్క సుప్రీంకోర్టు తీర్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్కే గౌస్, లాయరు ముప్పవరపు కిషోర్, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, బి వెంకటేశ్వర్లు, వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే రహీం, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు సిహెచ్ నరేష్, లాయర్ పోకురి కోటయ్య, గ్యార చిరంజీవి, టౌన్ పాస్టర్ల సంఘం అధ్యక్షులు జనార్ధన్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి చంద్రమోహన్, గౌడ్ పేరు రాము, మండలాల పాస్టర్ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ ఏం. విజయ సునీత ,ని మర్యాదపూర్వకంగా కలసి సత్కరించి మార్కాపురం జిల్లా అభివృద్ధి గురించి చర్చించిన మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ సిపి ఇంచార్జి శ్రీ అన్నా రాంబాబు , వైయస్సార్ సిపి రాష్ట్ర సెక్రటరీ, కొండేపి వైయస్సార్ సిపి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్. షంషీర్ అలీ బేగ్ , మార్కాపురం మాజీ పురపాలక సంఘ చైర్మన్ బాల మురళి కృష్ణ , వైయస్సార్ సిపి మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ సలీం , మరియు నాయకులు పాల్గొన్నారు...

# రూ.185 కోట్లతో విజయవాడ స్టేడియం అభివృద్ధి: మంత్రి మండిపల్లి..

**ఢిల్లీ, ఏప్రిల్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడల వికాసానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. లోకేశ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్ర ప్రదేశ్ కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియాన్ని (ఏజీఎంసీ) వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వందల కోట్లతో అభివృద్ధి..ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా మరో రూ.20 కోట్లు.. అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.160 కోట్లను మూడు దశల్లో ఖర్చు చేయనుందని మంత్రి మండిపల్లి తెలిపారు. విజయవాడకు తలమానికంగా నిలిచిన ఈ స్టేడియం గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శాప్ సమన్వయంతో దీని అభివృద్ధికి జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. విజయవాడ స్టేడియం అభివృద్ధితోపాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా క్రీడల వికాసానికి ఎంపీ అపూర్వ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం మంత్రులు, ఎంపీలు నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి కావాల్సిన నిధులను సాధిస్తున్నారని కొనియాడారు.

విజయవాడకే తలమానికంగా..ఆంధ్రప్రదేశ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విజయవాడ ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి శాశ్వత గుర్తింపు రావడంతో విజయవాడకు మహర్దశ పట్టనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి ప్రాంతంతో పాటుగా విశాఖ, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగవుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కానుందని, స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు




కానుందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని శివనాథ్ తెలిపారు. మహిళా క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందన్నారు. యువ కెరటాలైన అధికారులు జిల్లా యంత్రాంగంలో ఉండటం ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంపీ కృషి ప్రశంసనీయం..విజయవాడ ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధిలో ఎంపీ కేశినేని శివనాథ్ పాత్ర అత్యంత కీలకమని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. దాని అభివృద్ధి కోసం సుమారు 20 సార్లు స్టేడియానికి వెళ్లి సూచనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఎంపీ కేశినేని శివనాథ్ కోరినట్లుగా స్టేడియంలో ఓ బ్లాక్‌కు మహిళా క్రీడాకారిణి పేరు పెడతామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి స్టేడియం రూపు రేఖలు మారిపోనున్నాయని చెప్పుకొచ్చారు శాప్ చైర్మన్. వచ్చే సంవత్సరం ఓ అంతర్జాతీయ క్రీడాకారుడిని స్టేడియానికి తీసుకువచ్చి కార్యక్రమం చేపడతామని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు.

## అధికారులు వల్లే మా కార్యకర్తకు అన్యాయం జరిగింది: ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం, ఏప్రిల్ 08:** జనసేన కార్యకర్త శ్రీపతి వెంకటాచలం నిర్మిస్తున్న ఇంటిని మచిలీపట్నం మున్సిపల్ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పందించారు. కొబ్బరితోటలో శ్రీపతి వెంకటాచలం నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(బుధవారం) బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మీడియాతో మాట్లాడుతూ.. 'అధికారులు అత్యుత్సాహంతోనే మా కార్యకర్త శ్రీపతి వెంకటాచలంకు అన్యాయం జరిగింది. ఎంపీగా కాకుండా ఓ జనసేన కార్యకర్తగా శ్రీపతి వెంకటాచలంకు నేను అండగా నిలుస్తాను. కూల్చివేసిన ఇంటి స్థానంలో నా సొంత ఖర్చుతో మళ్లీ నిర్మాణం చేయిస్తాను. ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న సివిల్ వివాదాన్ని హ్యాండిల్ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. ఏకపక్ష నిర్ణయంతో అధికారులు మా కార్యకర్త ఇంటిని కూల్చి వేశారు. దీన్ని వైసీపీ వాళు రాజకీయం చేయడం సిగ్గుచేటు. వైసీపీ వాళ్లు ఆరోపిస్తున్నట్టు మా కూటమిలో ఎటువంటి విభేదాలు లేవు' అని ఆయన అన్నారు.

# అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకు మీడియాపై దాడా?



**అమరావతి, ఏప్రిల్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ మూకల దాడి యత్నాన్ని సీఎం చంద్రబాబుతో సహా పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా ఈ దుశ్చర్యకు తెగబడిందని వారు దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీ చర్యలను ఖండిస్తూ ఎక్స్‌లో స్పందించారు. "ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీలు దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమే. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయంపైకి వెళ్లడం వైసీపీ విష సంస్కృతికి నిదర్శనం. ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులకు, దాడులకు, ఒత్తిళ్లకు భయపడకుండా ప్రజా గళంగా నిలిచే పత్రికను, చానెల్‌ను నడుపుతున్నారు. జర్నలిజంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌ను సృష్టించుకున్నారు. అలాంటి సంస్థపై వైసీపీ బెదిరింపులు పనిచేయవు. రాజధానిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన 'ఆర్కే వీకెండ్ కామెంట్'కు సమాధానం చెప్పలేక దాడులు, నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోంది. ఆంధ్రజ్యోతి సంస్థపై వైసీపీ దాడిని అన్ని వర్గాలూ ఖండించాలి" అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఏబీఎన్ భయపడే రకం కాదు: లోకేశ్

జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టిందని మంత్రి లోకేశ్ అ న్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే, దమ్మున్న చానెల్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండించారు. 'జగన్... మీ మీడియా హైదరాబాద్ ఆఫ?సకు ఆంధ్రజ్యోతి ఎంత దూ రమో... ఆంధ్రజ్యోతికి, మీ మీడియా కార్యాలయం కూడా అంతే దూరంలో ఉందన్న సంగతి మర్చిపోవద్దు. మీడియా కథనాల పట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి ఇది కాదు. మీలాంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కు భయపడే రకం కాదు 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ఎండీ రాధాకృష్ణ. మీ నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి 'ఆంధ్రజ్యోతి' కార్యాలయంపైకి బుల్డోజర్లు పంపించినా ఏబీఎన్ ఆర్కే వెనక్కి తగ్గలేదు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి. కథనం ప్రచురిస్తే ఆధారాలతో ఖండించాలి. కథనం ప్రసారం చేస్తే తప్పయితే తప్పని చెప్పగలగాలి. ఇవేవీ మీ దగ్గర లేనప్పుడు ఇలాంటి దుర్మార్గపు దాడులకు తెగబడటం అలవాటుగా మార్చుకున్నారు. ఇది తప్పు జగన్.. జనం ఛీకొట్టినా మారకపోతే ఎలా? మీ వెనక గూండాలు ఉండొచ్చు. 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' వెనుక, ముందు ప్రజలు ఉన్నారు" అని మంత్రి లోకేశ్ హెచ్చరించారు.

హైదరాబాద్‌లోని ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ ఆధ్వర్యంలో దాడికి ప్రయత్నించడాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఖండించారు. వైసీపీ చర్యలపై ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ చేసి న విశ్లేషణను జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు దాడులకు దిగడం



అప్రజాస్వామికమన్నా రు. ఆయన చేసిన వ్యాఖ్యలు నచ్చకపోతే ప్రజాస్వామ్య రీతి లో సమాధానం ఇవ్వాలి తప్ప దాడులకు దిగడం సరికాదని వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా టీడీపీ కార్యాలయంపై దాడిచేసి విధ్వంసం సృష్టించిందని విమర్శించారు. ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు, పత్రికా స్వేచ్ఛను ఆకాంక్షించేవారు ఖండించాలని పవన్ పిలుపునిచ్చారు.

ఏబీఎన్–ఆంధ్రజ్యోతి నిప్పుకణిక: ఎంపీ లావు




'ఏబీఎన్–ఆంధ్రజ్యోతి నిజాలను నిర్భయంగా రాసే నిప్పుకణిక. వాటిని గుప్పెటో ?లపెట్టుకొని అణచివేయాలని చూడడం అవివేకం' అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. జగన్ తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి, సొంత పార్టీలో ఎదురవుతున్న వ్యతిరేకత నుం చి బయటపడడానికి ఏబీఎన్–ఆంధ్రజ్యోతి సం స్థలపై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. మంగళవారం పాలువాయిగేట్‌లో ఎంపీ మాట్లాడుతూ, పత్రికా స్వేచ్ఛను హరించాలని చూసే ఏ శక్తి చరిత్రలో నిలబడలేదని హెచ్చరించారు. గతంలో అధికారంలో ఉ న్నప్పుడు కూ డా మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేశారని దాని పర్యవసానమే 11 సీట్లకు పరిమితం కా వాల్సి వచ్చిందన్నారు.ఆంధ్రజ్యోతి రాతలు ఎప్పటికీ ప్రజాపక్షమేనని ఎంపీ స్పష్టం చేశారు.

గూండాగిరికి తావులేదు: సానా


ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీ మూకలు చేసిన దాడి దుర్మార్గం. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలే స్వయంగా రౌడీ మూకలను వెంటేసుకుని మీడియా కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటు. అమరావతి అంశంపై ఆధారాలతో ప్రశ్నిస్తున్న మీడియాపై దాడులకు దిగడం వైసీపీ పిరికిపంద చర్యకు నిదర్శనం. ప్రజాస్వామ్యంలో గూండాగిరికి తావులేదు. రెండు తెలుగు రాష్ట్రాలు సంతోషంగా ఉండటం జగన్‌కి ఇష్టం లేదు. అందుకే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు' అని రాజ్యసభ టీడీపీ ఎంపీ సానా సతీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరావతిపై విషం చిమ్మే జగన్ పత్రిక వద్ద నిరసన తెలపాలి: మాధవ్

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడటాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఖండించారు. అమరావతిపై నిరంతరం విషం చిమ్మే జగన్ పత్రిక ముందు వైసీపీ నేతలు తమ నిరసన వ్యక్తం చేయాలని సూచించారు. ఆంధ్రజ్యోతిలో అభ్యంతర కథనాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఖండన ఇవ్వాలి తప్ప భౌతిక దాడులకు దిగుతామంటే హర్షించే పరిస్థితి ఉ ండదన్నారు. జగన్ మీడి యా సాక్షిలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కూటమి నేతలపై నిరంతరం విషం చిమ్ముతారని, తప్పుడు వార్తలపై ఖండన ఇచ్చినా ప్రచురించరని మాధవ్ మండిపడ్డారు.

క్రైం కౌంటర్
విజయవాడ

# అమరావతి అభివృద్ధి ధ్యేయంగా ఇప్పటికి 29 గ్రామాలలో పర్యటించి డాక్టర్ మనోజ్



**అమరావతి-మల్కాపురం::::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** అమరావతి అభివృద్ధి ధ్యేయంగా ఇప్పటికి 29 గ్రామాలలో పర్యటించి డాక్టర్ మనోజ్ అమరావతి రాజధాని నిర్మాణం కోసం అలుపెరుగని,అంకుటీతదీక్షతో అమరావతి రాజధాని నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ 116 రూపాయలు విరాళాలు అందించాలని కోరుతూ, రాజధాని నిర్మాణం కోసం విరాళాలు ప్రభుత్వానికి గాని,క్యూ.అర్.కోడ్ ద్వారా గాని జమ చేస్తున్న ప్రతి ఒక్కరిని తన సొంతం ఖర్చులతో వారి కాళ్ళు కడిగి,పూలమాలలు తో సన్మానించి,దుస్సాలువాతో ఘనం గా సత్కరించి, అమరావతి నిర్మాణమే లక్ష్యంగా అలుపెరుగని అతనే ఒక సైనికుడై పేద ప్రజల కు వైద్య సేవ చేస్తూ, వచ్చిన సొమ్మును అమరావతి కోసం విరాళాలు ఇచ్చిన వారిని సన్మానించటమే లక్ష్యం గా వడివడిగా అడుగులు ముందుకువేస్తూన్న మనోజ్ సేవలు అభినందనీయం మంటున్నప్రజలు ,మనోజ్ మాట్లాడుతూ తన కుమార్తె అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి కి వైద్య విద్య పరీక్షలు జరుగుతున్నదున తన తరుపున నన్నే స్వయముగా ప్రజా సేవలు చెయ్యాలని కోరిందని, నాకుమార్తె ఆశయానికి, నేనే ముందుండి నడిపింస్తున్నానని, మనరాష్ట్ర భవిష్యత్తు కోసం,భావి తరాల లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అనందంకోసం,చంద్రన్న చేస్తున్న ప్రజాసేవకు తోడుగా ఉడుతా భక్తితో తను,తన కుమార్తె వైష్ణవి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా చూడాలనే తపనతొ అమరావతికి భూముల నిచ్చిన రైతు కుటుంబాలకు, రాజధాని నిర్మాణం కోసం విరాళాలు అందిస్తున్న ప్రజలకు కాళ్ళు కడిగి సన్మానం చేస్తున్నామన్నారు. కుల,మతాలకు అతీతముగా వైష్ణవి ఆమె తండ్రి డాక్టర్ మనోజ్ చేస్తున్న సేవలను అందించడంలో ముందున్నారని సన్మానం చేయించుకున్న ప్రతి ఒక్కరూ ఆనందం తొ ఉబ్బి,తబ్బిబ్బవ్వుతూ అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, డాక్టర్ మనోజ్ సంకల్పించిన అమరావతి అభివృద్ధిచెందాలన్న కోరిక నెరవేరాలని ఆశీర్వదిస్తున్నారన్నారు

# హైదరాబాద్‌లోని 'ఏబీఎన్' కార్యాలయంపై దాడి యత్నం

## ధర్నా పేరుతో వచ్చిన వైసీపీ నేతలు కార్యాలయంలోకి దూసుకెళ్లే యత్నం

**హైదరాబాద్/తిరుపతి, ఏప్రిల్ 8** 'వీకెండ్ కామెంట్'లో మహిళలను అవమానించారంటూ వైసీపీ నేతలు రచ్చకు దిగారు. హైదరాబాద్‌లోని 'ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి' ప్రధాన కార్యాలయంపై దాడికి ప్రయత్నించారు. శాంతియుత ప్రదర్శన పేరిట నానా యాగీ చేశారు. తిరుపతిలోనూ 'ఆంధ్రజ్యోతి' ప్రతులను తగలబెడుతూ, యాజమాన్యానికి వ్యతిరేకంగా అసభ్యకర పదజాలంతో వైసీపీ నేతలు నోరు పారేసుకున్నారు. జగన్ చేసిన 'మావిగన్' ప్రతిపాదనతో జనంలో పలుచనైన వైసీపీ నేతలు... దీని నుంచి దృష్టి మరల్చేందుకు వ్యూహం రచించారు. వైసీపీ తీరును విశ్లేషిస్తూ శనివారం 'ఏబీఎన్–ఆంధ్రజ్యోతి'లో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్'లో మహిళలను అవమానించారంటూ రాద్ధాంతం మొదలుపెట్టారు. 'ఏబీఎన్–ఆంధ్రజ్యోతి' సంస్థల ముట్టడికి రెండు రోజులుగా కసరత్తు మొదలు పెట్టారు. పథకం ప్రకారం మంగళవారం ఉదయం వైసీపీ నేతలు హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ వద్ద కలుసుకున్నారు. ప్లకార్డులు పట్టుకొని అక్కడికి సమీపంలోని 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' కార్యాలయం వైపు ఒక్క ఉదుటున పరుగులు తీశారు. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకునే యత్నం చేయగా తోసుకుంటూ ముందుకు వెళ్లారు. 'ఏబీఎన్' యాజమాన్యాన్ని జుగుప్సాకరంగా దూషిస్తూ, ప్రధాన కార్యాలయం లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఎట్టకేలకు వైసీపీ నేతలను పోలీసులు నిలువరించి... హద్దులు దాటొద్దని గట్టిగా హెచ్చరించారు. దీంతో వైసీపీ నేతలు 'ఏబీఎన్' కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్నామంటూనే దూషణలు చేస్తూ భయపట్టే ప్రయత్నం చేశారు. గంటకుపైగా అక్కడే ఉండి ఉద్రిక్తతలు సృష్టించారు. అక్కడి నుంచి కదలకపోతే కేసులు పెట్టాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించడంతో వెనక్కి తగ్గారు. ఈ ఆందోళన చేసిన వారిలో వైసీపీ నేతలు అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేశ్, జోగి రమేశ్, కాకాణి గోవర్ధన్ రెడ్డి, మేరుగ నాగార్జున, రామసుబ్బారెడ్డి, నేదురుమల్లి రామకృష్ణారెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ఎస్వీ కృష్ణమోహన్ రెడ్డి, లక్ష్మీ పార్వతి, కారుమూరి వెంకట్ రెడ్డి, మార్గాని భరత్, ఎమ్మెల్యే చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

తిరుపతిలో అరాచకం..

తిరుపతిలో మంగళవారం వైసీపీ శ్రేణులు అరాచకం సృష్టించాయి. రాయలసీమ సాగునీటి పథకంపై చర్చ పేరిట సమావేశమై 'ఆంధ్రజ్యోతి'పైనా, ఎండీ వేమూరి రాధాకృష్ణపైనా వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కారు. ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతులను, ఎండీ ఫొటోలను తగులబెట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రోజా అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'ఇప్పటికి పత్రికతోనే సరిపెట్టాం.. ఈసారి ఏకంగా పత్రికా కార్యాలయాలే తగులబెడతాం' అంటూ హెచ్చరించారు.

అంతా ప్లాన్ ప్రకారమే...

ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భవిష్యత్తు కార్యాచరణపై చర్చించే పేరిట మంగళవారం తిరుపతి డీపీఆర్ కల్యాణ మండపంలో వైసీపీ నేతలు సమావేశం ఏర్పాటు చేశారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు, ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని పిలుపిచ్చారు. సమావేశం మాటున 'ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి'కి వ్యతిరేకంగా మంగళవారం తిరుపతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ముందస్తుగా పథకం రూపొందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి, మాజీ మంత్రులు నారాయణస్వామి, శైలజానా?థ్, రోజా, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ




సిపాయి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన రెడ్డి, లలితకుమారి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి, వెంకటేగౌడ, సునీల్ కుమార్, నియోజకవర్గ సమన్వయకర్తలు భూమన అభినయ్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కరుణాకర రెడ్డి మాట్లాడుతూ..సమావేశం తర్వాత 'ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి'కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అన్నట్టుగానే సమావేశం ముగిశాక కల్యాణ మండపం నుంచి కార్యకర్తలు వెలుపలికి వచ్చి వీరంగం సృష్టించారు. వారి చేతుల్లో 'ఆంధ్రజ్యోతి' పత్రిక కట్టలున్న విషయం గుర్తించిన పోలీసులు వారిని అడ్డుకునేందుకు యత్నించారు. ఆ క్రమంలో వైసీపీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సమయంలో నేతలు వెలుపలికి వచ్చి రోడ్డుపై 'ఏబీఎన్– ఆంధ్రజ్యోతి'కి, పత్రిక ఎండీ వేమూరి రాధాకృష్ణకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఇదే సమయంలో కొందరు కార్యకర్తలు 'ఆంధ్రజ్యోతి' ప్రతులను, ఎండీ వేమూరి రాధాకృష్ణ ఫొటోలను తగలబెట్టారు. పోలీసులు నీళ్లు చల్లి అవి పూర్తిగా కాలిపోకుండా అడ్డుకున్నారు.

రోజా, కరుణాకర్‌రెడ్డిపై కేసులు

'ఆంధ్రజ్యోతి' ఎండీ రాధాకృష్ణను దుర్భాషలాడు తూ... పత్రిక ప్రతులను తగులబెట్టిన వైసీపీ నేత లపై తిరుపతి ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా అంతటా పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్నప్పటికీ వైసీపీ నాయకులు నిరసన ప్రదర్శనలు జరపడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ వ్యవహారంలో మాజీ మంత్రి రోజా, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సహా పలువురిపై కేసు నమోదు చేసినట్టు సీఐ శ్రీనివాసులు వెల్లడించారు. భూమన అభినయ్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, కార్పొరేటర్ అనిల్, వైసీపీ నాయకులు మల్లం రవిచంద్రారెడ్డి తదితరులపైనా కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పోలీసు ఆంక్షలను ఉల్లంఘించడం.. పత్రిక ప్రతులను తగలబెట్టడం.. వివిధ వర్గాల మధ్య వైషమ్యాలను సృష్టించే విధమైన వ్యాఖ్యలు చేయడంపై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్‌కు బెదిరింపులు

వైసీపీ బెదిరింపుల వ్యవహారం పరాకాష్ఠకు చేరింది. 'ఏబీఎన్'లో 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' చదివిన వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్ మధురవాణికి వైసీపీ నేతలు ఫోన్‌చేసి బెదిరించారు. తనను పుట్టా ప్రతాప్‌గా పరిచయం చేసుకున్న అతడు.. 'వీకెండ్ కామెంట్ ఎలా చదువుతావు' అంటూ ఏకవాక్య ప్రయోగం చేస్తూ, దూషించాడు. పిన్నెల్లి రాజ్యాంగం అనే ఫేస్‌బుక్ పేజీలో కూడా మధురవాణిని బెదిరిస్తూ కొందరు పోస్ట్‌లు పెట్టారు. మహిళ అని కూడా చూడకుండా మధురవాణి ఫొటో పెట్టిమరీ... 'జీతం కోసం దిగజారుతావా' అంటూ అసభ్యకర వ్యాఖ్యలు పోస్టు చేశారు.

# విభిన్న వాతావరణ పరిస్థితులు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: విపత్తు నిర్వహణ సంస్థ

**అమరావతి, ఏప్రిల్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయని ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విపత్తు నిర్వహణ సంస్థ బుధవారం సూచించింది. రాష్ట్రంలో ఎండ తీవ్రత, పిడుగులతోపాటు అకాల వర్షాలు పడతాయని హెచ్చరించింది. ద్రోణి ప్రభావంతో గురువారం తీర ప్రాంత జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో పిడుగులతో పాటు వర్షాలు పడతాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో సైతం చినుకులు పడే అవకాశం ఉందంది. ఉరుములు మెరుపుల వచ్చే సమయంలో చెట్ల కింద నిలబడ వద్దని ప్రజలకు స్పష్టం చేసింది.అలాగే రైతులతోపాటు పశువుల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ఇక పలు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయని విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. తూర్పుగోదావరి పైడిమెట్టలో 44 మిమీ వర్షపాతం, డి. పోలవరంలో 37.7 మిమీ, సీతానగరం 32.2 మిమీ వర్షం, పాయకరావుపేటలో 26 మిమీ వర్షపాతం నమోదు అయిందని వివరించింది. రాయలసీమలో మాత్రం ఎండల ప్రభావం కొనసాగుతుందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. పల్నాడు, తిరుపతిలో 42డిగ్రీ సిపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నగరి, చాగలమర్రి, పులివెందులలో భారీగా ఎండ కాసిందని చెప్పింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 41డిగ్రీసి ఉష్ణోగ్రతలు దాటినట్లు పేర్కొంది.

# వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ,



**ఏలూరు జిల్లా కైకలూరు::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి రాము- మండవల్లి లో ప్రముఖ వ్యాపారవేత్త మణికంఠ ట్రేడర్స్(ఏం..కే .టీ.) ప్రో..వర్రే పాండురంగారావు(రంగా). తన సొంత ఖర్చులతో తన తండ్రి వర్రే సహదేవుడు,పెద్ద కుమారుడు అఖిల్ జ్ఞాపకార్థం...వేసవికాలం దృశ్య మరియు ప్రజల అవసరాల వినియోగం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన రెండు వాటర్ టెంకర్లను ఎం.పీ.పీ.లు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మంచి ట్యాంకర్ ను అందుబాటులోకి తీసుకు తీసుకువచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త వర్రే రంగని దుశ్యాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు... ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో కోరారు..ముదినేపల్లి మండలానికి ఒక ట్యాంకర్ అలాగే మండవల్లి మండలానికి ఒక ట్యాంకర్ సరఫరా చేస్తున్నామని అన్నారు,, రెండు మండలాల ప్రజలకు ఎక్కడైన నీటి సమస్య వున్నా శుభకార్యాలకు,నేరుగా 9701662059 లేదా.. 94403424400 కీ ఫోన్ చేస్తే ఉచితంగా నీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో... రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, ఈడే వెంకటేశ్వరావు,రామిశెట్టి ప్రసాద్,కూనపరెడ్డి సత్యనారాయణ,మర్రివాడ సుధాకర్ రెడ్డి,చెబుయిన వీర్రాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, మెండ సురేష్ బాబు, గోకన్నా, గుడివాడ బాబీ, పల్ల కృష్ణ, శేషగిరి,చిట్టిబాబు, విజయ్ కుమార్,రంగిశెట్టి కొండా, సాక్షి సాయిబాబు, రాచురి కుమార్, దివి సతీష్,మండవల్లి ముదినేపల్లి,మండల వైస్సార్సీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇష్టారాజ్యంగా ఇన్‌చార్జి పోస్టులు!

## జూనియర్ విశ్లేషకుడుకు డ్రగ్స్ జీఎం బాధ్యతలు

## నేడు బీఎఫ్‌సీ సమావేశం


**అమరావతి, ఏప్రిల్ 8** ఆరోగ్యశాఖ లో ఇష్టారాజ్యంగా ఇన్‌చార్జి నియామకాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఏపీఎంఎస్ఐడీసీ అడ్డగోలు నిర్ణయాలకు కేరాఫ్‌గా మారుతోంది. ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా ఆరోగ్యశాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్.. ఏపీఎంఎస్ఐడీసీ ఎండీగా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జీవో కూడా ఆయనే ఇచ్చుకున్నారు. బీఎఫ్‌సీ(బిడ్ ఫైనలైజేషన్ కమిటీ) ఛైర్మన్‌గా కార్పొరేషన్ తీసుకున్న నిర్ణయాలను సమీక్షించాల్సిన ఆయనే.. ఎండీ హోదాలో అజెండా సిద్ధం చేస్తే పారదర్శకత ఎక్కడ ఉంటుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్పొరేషన్ ఎండీ హోదాలో ఆయన మరో అడ్డగోలు ఆర్డర్ ఇచ్చారు. ఏపీఎంఎ?సఐడీసీలో డ్రగ్స్ జనరల్ మేనేజర్(జీఎం) పోస్టు చాలా కీలకం. ఔషధ నియంత్రణ మండలిలో అసిస్టెంట్ డైరెక్టర్ హోదా కలిగి, గెజిటెడ్ గుర్తింపు ఉన్న అధికారులను ఈ పోస్టుల్లో నియమించాలి. కానీ.. ఆయన ఒక జూనియర్ విశ్లేషకుడుకు ఈ బాధ్యతలు అప్పగించారు. సదరు విశ్లేషకుడుకు కనీసం ప్రొబేషన్ కూడా పూర్తి కాలేదు. పైగా ఆయన నాన్ గెజిటెడ్ స్థాయి ఉద్యోగి. అలాంటి ఒక సూపరింటెండెంట్ స్థాయి ఉద్యోగిని ఏకంగా జీఎం ఇన్‌చార్జిగా నియమించడంపై మరిన్ని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కార్పొరేషన్‌లో ఈడీ, అడ్మిన్ జీఎం వంటి పెద్ద హోదా కలిగిన అధికారులున్నప్పటికీ పట్టలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు బుధవారం ఉదయం బీఎ?ఫసీ సమావేశం కూడా ఉంది. ఇందులో కీలకమైన మందులు, వైద్య పరికరాల కొనుగోలుకు నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే అర్హత లేకపోయినా తమకు అనుకూలంగా ఉంటారన్న ఉద్దేశంతో ఇష్టారాజ్యంగా ఇన్‌చార్జి పోస్టులు ఇస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



క్రైం కౌంటర్

సినిమా

గురువారం 09 ఏప్రిల్ 2026



## పన్నీటితో స్నానం.. ఖరీదైన కార్లలో ప్రయాణం.. చివరకు అనాథలా రైల్వే స్టేషన్‌లో మరణం..

తెలుగు సినీ రంగంలో ఒకప్పుడు వెలిగి, కోట్లు సంపాదించి, చివరకు కటిక దారిద్ర్యంతో కన్నుమూసిన హాస్యనటుడు కస్తూరి శివరావు జీవితం ఒక విషాద గాథ. నేటితరం బ్రహ్మానందం, సునీల్, వెన్నెల కిషోర్, ఆలీల లాగే, గత తరం రేలంగి, రమణారెడ్డి, రాజబాబుల లాగే, అంతకు ముందు కస్తూరి శివరావు వెండితెరపై నవ్వుల పూయించారు. తెలుగు సినీ రంగంలో తొలి స్టార్ కమెడియన్‌గా కీర్తి గడించిన ఆయన నటుడిగా లెక్క పెట్టలేనంత డబ్బు సంపాదించారు. అదే రీతిలో దుబారా చేసి, చివరికి ఒక అనామకుడిగా మరణించారు. శివరావు 1913లో కాకినాడలో జన్మించారు. తండ్రి ఉపాధ్యాయుడు కాగా, ఆయనకు చదువు కన్నా పద్యాలు, పాటలు, నాటకాలపైనే ఆసక్తి ఎక్కువ. నాటక రంగంలో హాస్యాన్ని పండించి, కామెడీతో సినిమా ఛాన్సులు అందుకున్నారు.1939లో వరవిక్రయం సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత స్వర్గసీమ చిత్రంతో ప్రజలకు మరింత దగ్గరయ్యారు. బాలరాజు, గుణసుందరి కథ, లైలా మజ్ను, శ్రీ లక్ష్మమ్మ కథ, స్వప్న సుందరి వంటి సూపర్ హిట్ చిత్రాలలో నటించి పేరు ప్రఖ్యాతులు పొందారు. తెరపై ఆయన కనిపించగానే ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు వెల్లివిరిసేవి. ఆ రోజుల్లోనే లక్ష రూపాయలు పారితోషికంగా తీసుకున్న ఆయన పన్నీటితో స్నానం చేసేవారని, ఖరీదైన బ్యూకో కారులో దర్జాగా తిరిగేవారని ప్రచారంలో ఉంది. తమ సినిమాల్లో శివరావు ఉండాల్సిందేనని అప్పటి హీరోలు, నిర్మాతలు పట్టుబట్టేవారంటే ఆయనకున్న డిమాండ్ అర్థం చేసుకోవచ్చు. శివరావు కేవలం నటుడిగానే కాక, గొప్ప దాతగా కూడా పేరుపొందారు. జేబులో నోట్ల కట్టలు పెట్టుకుని తిరుగుతూ, అడిగిన వారందరికీ సాయం చేసేవారు. భూమి, ధనం వంటి దానధర్మాలు చేశారు. అయితే, పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు కదా. సినిమా నిర్మించాలన్న ఆలోచన ఆయన పాలిట శాపంగా మారింది.ఆయన స్వీయ నిర్మాణంలో 1950లో నాగిరెడ్డి నాగేశ్వరరావుతో తీసిన పరమానందయ్య శిష్యులు సినిమా భారీ నష్టాలను తెచ్చిపెట్టింది. ఒకప్పుడు బ్యూకో కారులో తిరిగిన ఆయన తిరిగి సైకిల్ తొక్కుకునే స్థాయికి పడిపోయారు. ఇల్లు, కారు, ఆస్తులు అన్నీ పోగొట్టుకున్నారు. కోట్లు సంపాదించిన శివరావు, ఆ తర్వాత అవకాశాలు అడగాలంటే నామోషీగా భావించారు. ఆర్థిక ఇబ్బందులకు తోడు, తాగుడు వ్యసనమై, ఆయన జీవితాన్ని మరింత దిగజార్చింది. అవకాశాలు తగ్గిపోవడంతో మళ్లీ నాటక రంగాన్ని ఆశ్రయించారు. ఎన్.టి. రామారావు వంటి మహానటులు అభిమానంతో కొన్ని సినిమాల్లో అవకాశాలు కల్పించినా, షూటింగ్‌లకు తాగి రావడంతో తదుపరి ఛాన్సులు రాలేదు. శివరావు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. ఆకలితో చనిపోవడం ఇష్టం లేక, ఒంట్లో శక్తి లేకపోయినా నాటకాలు వేసేందుకు వెళ్ళేవారు. పౌష్టికాహారం లేక చిక్కి శల్యమైపోయారు. చివరిసారిగా 1966లో తెనాలిలో ఒక నాటకంలో వేషం వేయడానికి వెళ్లారు. నాటకం ముగిశాక స్టేషన్‌లోని బల్లపై పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం చలనం లేకపోవడంతో, ఎవరో అనాథ శవమని భావించారు. ఒక ప్రయాణికుడు ఆయన్ను గుర్తుపట్టాడట, ఆయన మృతదేహాన్ని స్వస్థలానికి పంపేందుకు కారు మాట్లాడగా, డ్రైవర్ శవాన్ని తీసుకెళ్లనని వాదించాడు. చివరకు డిక్కీలో ఆయన మృతదేహాన్ని పెట్టాల్సి వచ్చిందట. తన స్టార్‌డమ్ ఉన్నా చివరి చూపుకు కూడా చాలా మంది తారలు రాకపోవడం విషాదం. చివరికి పాడె మోయడానికి నలుగురు మనుషులకు డబ్బులు ఇచ్చి పిలిపించాల్సి రావడం అత్యంత దైన్యం.



## ప్రతిరోజూ రెండు కివీ పండ్లు తింటే శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా..?



నేటి ఉరుకుల పరుగుల జీవితం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు ఇంటింటికీ సాధారణమైపోయాయి. ఈ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి చాలామంది రకరకాల మందులు వాడుతుంటారు. అయితే వీటన్నింటికంటే ప్రతిరోజూ రెండు కివీ పండ్లు తినడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తాజా వైద్య పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సుమారు 184 మందిపై నిర్వహించిన ఒక అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశోధకులు వీరిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి ప్రతిరోజూ రెండు కివీ పండ్లు, మరో బృందానికి ఇసబ్గోల్ లేదా సైలియం పొట్టు ఇచ్చారు. నాలుగు వారాల తర్వాత చూస్తే.. కివీ పండ్లు తిన్నవారిలో జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, కడుపునొప్పి, ఒత్తిడి వంటి సమస్యలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు.

జీర్ణ వ్యవస్థకు సంజీవని

కివీ పండులో ఉండే యాక్టినిడిన్ అనే ఎంజైమ్, అధిక ఫైబర్ కంటెంట్ ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే కరిగే ప్రీబయోటిక్ ఫైబర్ ప్రేగులలోని మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడి, కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది.

రోగనిరోధక శక్తికి కేరాఫ్ అడ్రస్

కేవలం జీర్ణక్రియకే కాదు, కివీ పండు రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా మేటి. కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి అంటువ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది. రోజూ రెండు గోల్డెన్ కివీ పండ్లు తినే వృద్ధులలో గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ వంటి సమస్యలు తక్కువగా ఉంటాయని, ఒకవేళ అనారోగ్యం సోకినా వారు చాలా వేగంగా కోలుకుంటారని అధ్యయనం తేల్చింది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.బరువు నియంత్రణ: తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక.

కంటి చూపు: కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ల్యూటిన్, జీక్సాంథిన్ వంటి మూలకాలు కివీలో ఉన్నాయి.

చర్మ సౌందర్యం: యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మార్చుతాయి.

జాగ్రత్తలు తప్పనిసరి

కివీలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నా, కొందరికి ఇది అలెర్జీని కలిగించవచ్చు. నోరు వాపు లేదా దురద వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. మొదట్లో తక్కువ పరిమాణంలో తింటూ మీ శరీరానికి ఇది పడుతుందో లేదో చూసుకోవడం మంచిది.

## ఏం జరుగుతుందో తెలిస్తే ఆ అలవాటు మానే వరకు నిద్రపట్టదు



చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ కప్పుతో రోజును ప్రారంభించడం ఒక అలవాటు. ఆ ఛాయ్ పడకపోతే ప్రాణం లేవదని, బుర్ర పనిచేయదని అంటుంటారు. అయితే, పరగడుపున టీ తాగడం వల్ల మీ శరీరంలో కొన్ని ప్రతికూల శారీరక మార్పులు సంభవిస్తాయని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, అది మీ జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ప్రమాదకరమైన సంకేతం కూడా కావచ్చు.

జీర్ణ సమస్యలు

టీలో ఉండే కెఫీన్ శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుందని మనం భావిస్తాం. కానీ, పరగడుపున దీనిని తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ స్రావం ఒక్కసారిగా పెరుగుతుంది. దీనివల్ల అజీర్ణం, ఛాతీలో మంట మరియు కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, కడుపు లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతిని, కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

డీహైడ్రేషన్

రాత్రంతా నిద్రపోయి ఉదయం లేవగానే మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. టీకి మూత్రవిసర్జనను ప్రేరేపించే గుణం ఉండటం వల్ల, ఖాళీ కడుపుతో దీనిని తాగినప్పుడు శరీరంలోని ద్రవాలు మరింత తగ్గిపోతాయి. దీనివల్ల రోజు మొదట్లోనే తీవ్రమైన అలసట, నీరసం మరియు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది తమకు టీ తాగకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని భావిస్తారు, కానీ వాస్తవానికి టీ వల్ల కలిగే డీహైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు.

సరైన పద్ధతి ఏంటి?

ఉదయాన్నే లేవగానే టీకి బదులుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అత్యంత ఉత్తమమైన అలవాటు. నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి మరియు జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఒకవేళ మీరు టీ తాగాలనుకుంటే, ఏదైనా అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత తీసుకోవడం సురక్షితం. అప్పుడు ఆహారం కడుపులో ఉండటం వల్ల టీలోని కెఫీన్ నేరుగా కడుపు గోడలపై ప్రభావం చూపదు.

చిన్నపాటి మార్పులే పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తాయి. టీలో అల్లం లేదా యాలకులు వంటి సహజ పదార్థాలు చేర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, అది పరగడుపున తాగకపోవడమే శ్రేయస్కరం. ఉదయాన్నే నీటితో పాటు కొన్ని నానబెట్టిన బాదం పప్పులు లేదా వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల మీ శరీరానికి తగిన పోషణ లభిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మీ ఉదయపు అలవాట్లను ఒక్కసారి పునరాలోచించుకోండి.

# రాజస్థాన్ హ్యాట్రిక్

## జైస్వాల్, వైభవ్ మెరుపు ఇన్నింగ్స్ ముంబైపై ఘన విజయం




గువాహటి: ఈ ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ అంచనాలకు మించి రాణిస్తోంది. మంగళవారం జరిగిన వర్ష ప్రభావిత మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పటిష్ట ముంబై ఇండియన్స్‌పై విరుచుకుపడింది. దీంతో 27 పరుగుల తేడాతో రియాన్ పరాగ్ సేన ఘన విజయాన్ని సాధించింది. వరుసగా మూడో గెలుపుతో హ్యాట్రిక్ కొట్టిన రాయల్స్.. ఆరు పాయింట్లతో టేబుల్ టాపర్‌గా ఎగబాకింది. అంతకుముందు వర్షం కారణంగా రాత్రి 10.10 గంటలకు ఆరంభమైన మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. ముందుగా రాజస్థాన్ 11 ఓవర్లలో 3 వికెట్లకు 150 పరుగులు చేసింది. యశస్వీ జైస్వాల్ (32 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో 77 నాటౌట్), వైభవ్ సూర్యవంశీ (14 బంతుల్లో 1 ఫోర్, 5 సిక్సర్లతో 39) అదరగొట్టారు. స్పిన్నర్ ఘజన్‌ఫర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో ముంబై 11 ఓవర్లలో 9 వికెట్లకు 123 పరుగులు చేసింది. రూథర్‌ఫోర్డ్ (8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 25), నమన్ ధిర్ (13 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 25) రాణించారు. బర్గర్, సందీప్, రవి బిష్ణోయ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా జైస్వాల్ నిలిచాడు. పోరాటమే లేకుండా..: సవాల్‌తో కూడిన ఛేదనలో ముంబై బ్యాటర్లు ఆరంభం నుంచే తడబడ్డారు. తొలి మూడు ఓవర్లలోనే ఓపెనర్ రికెల్టన్ (8), సూర్యకుమార్ (6), రోహిత్ శర్మ (5) పెవిలియన్‌కు చేరారు. అప్పటికి స్కోరు 22 మాత్రమే. ఇక ఐదో ఓవర్‌లో స్పిన్నర్ బిష్ణోయ్ డబుల్ ఝలక్ ఇచ్చాడు. కెప్టెన్ హార్దిక్ (9), తిలక్ (14)లను అవుట్ చేయడంతో ముంబై 46/5 స్కోరుతో ఓటమి దిశగా సాగింది. అయితే నమన్, రూ?థర్‌ఫోర్డ్ జోడీ కాసేపు పోరాడింది. ఆరో ఓవర్‌లో నమన్ 6,4తో 14 రన్స్... తర్వాతి ఓవర్‌లో రూథర్‌ఫోర్డ్ రెండు ఫోర్లతో 15 రన్స్ రాబట్టారు. ఇక తుషార్ ఓవర్‌లోనూ రూథర్‌ఫోర్డ్ రెండు సిక్సర్లతో కాస్త ఆశలు రేపాడు. కానీ అదే ఓవర్‌లో స్లో బాల్‌కు క్యాచ్ అవుటయ్యాడు. అయితే ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 17 బంతుల్లోనే 47 పరుగులు జత చేర్చారు. ఆ వెంటనే నమన్‌ను పేసర్ బర్గర్ అవుట్ చేయడంతో ముంబై పరాజయం ఖాయమైంది.తొలి బంతి నుంచే బాదుడు: కొన్ని గంటల పాటు పిచ్‌ను కవర్లతో కప్పి ఉంచడంతో టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ వెంటనే బౌలింగ్ ఎంచుకున్నాడు. కానీ బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఓపెనర్లు జైస్వాల్, వైభవ్ పరుగుల వర్షం కురిపించారు. పవర్‌ప్లే 3.2 ఓవర్లే కావడంతో.. అయితే సిక్స్ లేదంటే ఫోర్ అన్నట్టుగా ఈ జోడీ విధ్వంసం సాగింది. పేసర్ దీపక్ చాహర్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే జైస్వాల్ 4,6,4,4,4తో 22 పరుగులు రాబట్టాడు. ఇక వైభవ్ రెండు సిక్సర్లతో పేసర్ బుమ్రాకు స్వాగతం పలికాడు. బౌల్ట్ సైతం 22 పరుగులు సమర్పించుకోగా.. రాజస్థాన్ కేవలం 16 బంతుల్లోనే 50 రన్స్ పూర్తి చేసింది. ఈ దశలో హార్దిక్ నాలుగో ఓవర్‌లో నాలుగు పరుగులే ఇచ్చి కాస్త కట్టడి చేశాడు. ఇక శార్దూల్ ఓవర్‌లో 6,4,6 బాదిన వైభవ్ అదే ఓవర్‌లో వెనుదిరిగాడు. దీంతో తొలి వికెట్‌కు 30 బంతుల్లో 80 పరుగుల తుఫాన్ భాగస్వామ్యం ముగిసింది. జురెల్ (2) విఫలం కాగా.. ఉన్నకాసేపు కెప్టెన్ పరాగ్ (20) రెండు సిక్సర్లు, ఓ ఫోర్‌తో వేగం చూపాడు. అటు జైస్వాల్ 23 బంతుల్లోనే వరుసగా రెండో ఫిఫ్టీని పూర్తి చేశాడు. ఆఖరిదైన 11వ ఓవర్‌లో జైస్వాల్ మూడు ఫోర్లతో 18 రన్స్ రాబట్టగా స్కోరు 150కి చేరింది.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In